అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 07 మార్చి 2023 పేజీలు : 04

హనుమంతుని వాహనంపై దర్శనమిచ్చిన శ్రీహరి

కదిరి టౌన్, మార్చి 6 ప్రభాతవార్త

హనుమంతుని వాహనంపై ఊరేగుతున్న శ్రీహరి

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమద్ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీదేవిభూదేవి సమేతుడైన శ్రీహరి హనుమంతుని వాహనంపై భక్తాదులకు దర్శనమిచ్చారు. తొలుత యాగశాలలో స్వామి వారి నిత్య కైంకర్యములు, మహానివేదన, మహా మంగళ హారతులు, ధూపదీప నైవేదాయలతోపాటు, విశేష కుంకుమార్చన, పుష్పాభిషేకాలతో ఖాద్రీశుని విశేషంగా పూజించిన అనంతరం స్వామివారికి మహానైవేద్యం తినిపించిన పిమ్మట శ్రీవారిని హనుమంతుని వాహనంపై ఆసీనులను చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఈఓ జరిపిటి గోపాల కృష్ణలతోపాటు పాలక మండలి సభ్యులు తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. హనుమంతుని వాహనానికి ఉభయ దారులుగా జొన్న ఈరయ్యలు, జొన్న శేషయ్యలు వ్యవహరించారు.

జడ్పి చైర్మన్ కూతురుని అభినందించిన సిఎం జగన్

జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ కుమార్తెను అభినందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 6 ప్రభాతవార్త

జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ కుమార్తె చిన్నారి చేతనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. కుమారి చేతన పాడిన జయహో జగనన్న ఇప్పుడైనా.. ఇంకెప్పుడైనా.. మన ఆంధ్ర సీఎం మన జగనన్న అన్న పాట ప్రజాధరణ చూరగొంటోంది. ఈ నేపథ్యంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ తన కుమార్తె చేతనతో కలిసి సోమవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా చిన్నారి చేతనను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ భర్త తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వ్యక్తుల సోషియల్ మీడియా వివాదం

అనంతలో.. ఉద్రిక్తత

- పరస్పర సవాళ్లతో అట్టుడికిన అనంత

- ఆకతాయిల రాళ్ల దాడిలో పోలీసులకు గాయాలు

వైసిపి కార్యకర్త హరికృష్ణరెడ్డిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

పోలీసు జీపును అడ్డుకుంటున్న టీడీపీ నేతలు

అనంతపురం సిటీ, మార్చి 6 ప్రభాతవార్త

గుంటూరుకు చెందిన ఇద్దరు వ్యక్తుల సోషియల్ మీడియా వివాదం అనంతపురం నగరంలో ఉద్రిక్తతకు దారి తీసింది. గుంటూరుకు చెందిన వైసిపి కార్యకర్త హరికృష్ణరెడ్డి, టిడిపి కార్యకర్త అంజిలు సోషియల్ మీడియాలో తమదంటే తమ పార్టీ గొప్పదని పరస్పరం వివాదం రాజేశారు. ఇదే సందర్భంలో రాప్తాడు నియోజకవర్గం నుంచి ఇద్దరు మధ్య తలెత్తిన వివాదం రాప్తాడు, వైసిపి టీడీపీ ముఖ్య నేతలప్రస్తావనను చేసుకున్నారు. దమ్ముంటే పరిటాల కుటుంబంపై చేసిన ఆరోపణలను రాప్తాడుకు వెళ్లి మాట్లాడాలని టిడిపి కార్యకర్త వైసిపి కార్యకర్త హరికృష్ణరెడ్డిని సోషియల్ మీడియా వేదికగా సవాల్ విసిరి రెచ్చగొట్టాడు. దీంతో వైసీపీ కార్యకర్త హరికృష్ణరెడ్డి సోమవారం రాప్తాడుకు వచ్చి నేను రాప్తాడులో ఉన్నాను, అనంతపురం టవర్‌క్లాక్ వద్దకు వె ళ్తున్నాను, ధైర్యం ఉన్న వారు ఎవరైనా ఉంటే అడ్డుకోండని మరోమారు సోషియల్ మీడియా ద్వారా రెచ్చగొట్టి టవర్‌క్లాక్ వద్దకు చేరుకున్నారు. హరికృష్ణరెడ్డికి మద్దతుగా రాప్తాడు వైకాపా నాయకులు కూడా టవర్‌క్లాక్ వద్దకు చేరుకున్నారు. ఇదే సందర్భంలో టీడీపీ నేతలు కూడా టవర్‌క్లాక్ వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వివాదానికి కారణమైన హరికృష్ణరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని జీపులో తరలించే ప్రయత్నం చేయగా, టీడీపీ నేతలు అతనిపై దాడికి యత్నించారు. పోలీసులు ఇదే సందర్భంలో స్వల్ప లాఠీ చార్జి చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. అయితే ఇదే సందర్భంలో ఆకతాయిలు విసిరిన రాయి పోలీస్‌కానిస్టేబుల్‌కు తలకు తగిలి అతను గాయపడ్డారు. డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సమస్యను సర్ది మనిగించేలా సమన్వయంతో వ్యవహరించారు. కాగా, జిల్లాకు సంబంధం లేని ఇద్దరు వ్యక్తులు జిల్లాలోనే అత్యంత ఫా క్షన్‌ప్రభావితమైన నియోజకవర్గం రాప్తాడులో తిరిగి ఫ్యాక్షన్‌కు ఆజ్యం పోసేలా వ్యవహరించిన తీరుపట్ల జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి కవ్వింపు చర్యల వల్ల జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు కారణమైన ఇద్దరిపైన కఠినంగా పోలీసులు వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

అనవసర యాప్ ల తొలగింపుకు కృషి

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి. రామచంద్రారెడ్డి

అనంతపురము, మార్చి06 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనవసర యాప్‌ల సమస్యలను శాసన మండలిలో అడుగుపెట్టిన తక్షణమే పరిష్కరిస్తానని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి. రామచంద్రారెడ్డి అన్నారు. ఉమ్మడి కడప అనంతపురం జిల్లాలలో ఎంవి రామచంద్రారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో అడుగుపెట్టిన నాటి నుం చే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సామరస్యపరమైన వాతావరణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో కొంతమంది ఉపాధ్యాయులను మభ్య పెట్టి వారి సమస్యలను కనీసం ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకుపోలేద న్నారు కానీ తాను మాత్రం 24 గంటలు ఉపాధ్యాయ వర్గ సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.. ఉపాధ్యాయ వర్గ ప్రతినిధిగా తనకు శాసనమండలిలో అడుగు పెట్టే అవకాశం ఇవ్వాలని అందుకు మీరందరూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి తన విజయానికి కృషి చేయాలని అభ్యర్థించారు. **సొమ్ముడు అయినా యం.వి. రామచంద్రారెడ్డి సరైన అభ్యర్థి : పులివెందుల మున్సిపల్ వైస్‌చైర్మన్ వై.ఎస్ . మనోహర్ రెడ్డి:** సేవా దృక్పథం మంచి మనిషి నాయకత్వ లక్షణాలు కలిగిన ఎన్వి రామచంద్రారెడ్డిని ఉపాధ్యాయులందరూ బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలిపించాలని పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు.. పులివెందుల నగరంలో వైయస్ మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటే ఎం.వి.రామచంద్ర రెడ్డి శాసనమండలిలో అడుగు పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. **పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ :** యం.వి రామచంద్రారెడ్డి లాంటి సామాజిక స్పృహ సామాజిక దృక్పథం ఉన్న నేతను గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

ప్రచారం నిర్వహిస్తున్న అర్జున్ ఎమ్మెల్యే

అనంతపురం సిటీ, మార్చి 6 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్ట తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఉద్యోగులను కోరారు. నగరంలోని ఇరిగేషన్‌కార్యాలయం, పవర్ ఆఫీస్, పెన్నార్‌భవన్, పంచాయితీ రాజ్, ట్రాన్స్‌కో ఎస్సీ కార్యాలయం, రూరల్ ఎంపిడిఓ కార్యాలయాల్లో సోమవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వైసీపీ అభ్యర్థుల తరుపున విస్తృతప్రచారం నిర్వహజంచారు. ఆయా కార్యాలయాల్లోని ఉద్యోగులను కలిసి మీతోపాటు మీ కుటుంబీకుల్లో పట్టభద్రులు, ఉద్యోగుల చేత పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిలకు ఓటు వేయించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాబోవు రోజుల్లో రాష్ట్ర అభివృద్ధికి ఎమ్మెల్సీ ఎన్నికలు గెలుపు నాంది కావాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, రాష్ట్రమైనార్టీఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, లీలావతి, ముంతాజ్ బేగం, సంపంగి రామాంజినేయులు, సాకే చంద్రలేఖ, అనిల్‌కుమార్‌రెడ్డి, లావణ్య, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణవేణి, అనుబంధ సంఘాల అధ్యక్షులు కొర్రపాడు హుస్సేనప్పీరా, శ్రీదేవి, బిసి సంఘాల జెఎసి రాష్ట్ర కన్వీనర్ బిసి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యేగా గెలిపించినందుకు తాడిపత్రి ప్రజలకు రుణపడి ఉన్నా

- ప్రజా సంక్షేయయాత్రలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

చాగల్లు ప్రాజెక్ట్‌పై జనసందోహం నడుమ ప్రజాసంక్షేమయాత్ర

పెద్దపప్పూరు, మార్చి 6 ప్రభాతవార్త

తాను తాడిపత్రి అభివృద్ధికి కట్టుబడి వున్నానని, తనను ఎమ్మెల్యేగా గెలిపించిన తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికి రుణపడి వుంటానని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలో 7 రోజు ప్రజాసంక్షేమయాత్ర పాదయాత్రలో భాగంగా సోమవారం చెర్లోపల్లి, తురకపల్లి, చిన్నఎక్కలూరు మీదుగా చాగల్లుకు చేరుకుంది. పాదయాత్రకు రాష్ట్ర స్రీ శిశుసంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్, ఎడిసిసి చైర్మన్ నిఖిత సంఘీభావం తెలిపారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డికి వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చాగల్లులో ఏర్పాటు చేసిన సభావేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో కక్షలు పెంచుకోకుండా ఫ్యాక్షన్‌కు దూరంగా వుండాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కుటుంబంలో అందరూ విద్యావంతులు కావాలన్నారు. జె.సి సోదరులు రాజకీయ ఉనికి కోసం గ్రామాల్లో కక్షలు పెంచేకి ప్రోత్సహి స్తున్నారన్నారు. చాగల్లు ప్రాజెక్ట్‌లో గతంలో నీరు వుండేదికాదని ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రాజెక్ట్ నిండుకుండలా మారిందన్నారు. నియోజకవర్గంలో భూగర్భజలాలు పెరగడంతో రైతుల కుటుంబాలు సంతోషంగా ఈనాడు పంటలు పండించుకుంటున్నారన్నారు. పిల్లలను చదివించుకుంటూ సంతోషంగా వున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉన్నంత వరకు ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందుతా యన్నారు. తాడిపత్రి మండలం బోడాయిపల్లి గ్రామంలో జె.సి సోదరుల ప్రోత్సాహంతో వైసిపి సానుభూతిపరుడు హరిజన హరినాథ్‌పై పిడియాక్ట్ నమోదు చేయడం దారుణమన్నారు. అమాయకులను పావులుగా మార్చుకుని గ్రామాల్లో కక్షలు పెంచడం రాజకీయాలు చేయడం జె.సి సోదరులకు అల వాటు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథ్‌రెడ్డి, జెడ్‌పిటిసి రమాదేవి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణ, రఘునాథ్‌రెడ్డి, ఓబిరెడ్డి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్యాలయాల్లో జిల్లా విద్యాశాఖ పాలన...!

- ఏ కార్యాలయానికి వెళ్ళాలో తెలియని స్థితిలో ప్రజలు - గత మూడు సంవత్సరాలుగా ఇదే పరిస్థితి

- జిల్లా విభజన తర్వాత తగ్గిన సిబ్బంది, రికార్డులు, ఫర్నీచర్స్ - పాత ఆఫీసుకు మరమ్మతులు చేస్తే ఓకే చోట పాలనకు అవకాశం

పాత జిల్లా విద్యాశాఖ కార్యాలయం, కొత్త జిల్లా విద్యాశాఖ కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

ఒక శాఖకు సంబంధించి ఒక కార్యాలయంలో పాలన కొనసాగుతుంటుంది. కానీ జిల్లా విద్యాశాఖ పాలన మాత్రం రెండు కార్యాలయాల్లో కొనసాగుతుండటం గమనార్హం. ఏవైనా పనిమీద వచ్చే ప్రజలు ఏ కార్యాలయానికి వెళ్ళాలో తెలియని పరిస్థితిలో వున్నారు. పాత కార్యాలయానికి మరుమత్తులు చేయిస్తే సొంత భవనం నుంచి జిల్లా విద్యాశాఖ పాలనను కొనసాగించడానికి అవకాశం వుంది. అనంతపురం పట్టణంలోని కమలానగర్‌లో జిల్లా విద్యాశాఖ కార్యాలయం (సొంత భవనం) వుంది. ఆ కార్యాలయానికి గత మూడేళ్ల క్రితం అప్పటి విద్యాశాఖ కమిషనర్ చిన వీరభద్రుడు ఆకస్మికతంగా తనిఖీ చేసి తాత్కాలికంగా మరొక కార్యాల యానికి షిఫ్ట్ కావాలని అప్పటి డీఈవో కె.శామ్యూల్‌ను ఆదేశించారు. అప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారులు పలు భవనాలను పరిశీలించారు. కానీ ఆఖరికి గిల్డాఫ్ సర్వీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ని ముందుగానే లీజుకు తీసుకున్న ఫేస్ ప్రైవేట్ స్కూల్ (ప్రస్తుతం డీఈవో ఆఫీస్ ప్రక్కన, పైన వుంది) యాజమాన్యంని కాదని గిల్డాఫ్ సర్వీస్ స్కూల్ యాజమాన్యంతో ఐదు గదులను జిల్లా విద్యాశాఖ బలవంతంగా తమ ఆధీనంలోకి తీసుకుని దాదాపు రూ.10 లక్షలు ఖర్చు చేసి తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పట్లో గదులు కేటాయింపై కాస్త వివాదం చోటు చేసుకుంది. ఆ తర్వాత పాత ఆఫీసు నుంచి డీఈవో, ఇద్దరు ఏడీలు, ఏ,బి,సి సెక్షన్లు, తపాల, ఐటి సెల్ విభాగాలను తాత్కాలిక కార్యాలయానికి షిఫ్ట్ చేశారు. పాత కార్యాలయ లో ప్రస్తుతం పరీక్షల విభాగం, డిసిఈబి విభాగం మాత్రమే వుంది. అందువలన జిల్లా విద్యాశాఖ పాలన పాత, కొత్త జిల్లా విద్యాశాఖ కార్యాలయాల నుంచి గత మూడేళ్లుగా కొనసాగుతుంది. ఏవైన పనిమీద వచ్చే ప్రజలు ఏ పని కోసం ఏ కార్యాలయానికి వెళ్ళాలో తెలియక అటు, ఇటు తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పాత జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి పాలనను అందించేందుకు మంచి అవకాశం వుంది. జిల్లా విభజన కాకముందు జిల్లా విద్యాశాఖ పాలన ఇక్కడ నుంచే కొనసాగింది. అందులో నూ ప్రస్తుతం జిల్లా విభజన కావడంతో ఉద్యోగుల సంఖ్య, రికార్డులు, ఫర్నీచర్స్ తగ్గడం వలన చాలా స్థలం కలిసి వస్తుంది. పాత కార్యాలయం నుంచి ఉద్యోగులు డీఈవో సంతకాలు కోసం తాత్కాలిక డీఈవో ఆఫీసుకు రావడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా విద్యాశాఖ పాలన పాత కార్యాలయం నుంచే కొనసాగిస్తే ఇటు ప్రజలకు, అటు ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చే అవకాశాలు లేదు. అందువలన పాత జిల్లా విద్యాశాఖ కార్యా లయానికి మరుమత్తులు చేసి, మరుగుదొడ్లు నిర్మించి జిల్లా విద్యాశాఖ పాలనను ఒకే చోట నుంచి కొనసాగిస్తే బాగుంటుందని ప్రజలతో పాటు పలువురు టీచర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపైన సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం : డీఈవో యం.సాయిరాం

ఇటీవల తాను పాత జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని పరీక్షల విభానికి వెళ్ళాను. త్వరలో ఇంజనీర్లతో కలిసి ఆ బిల్డింగ్ మొత్తాన్ని పరిశీలిస్తాము. అవసరం అయితే మరుమత్తులు చేయడానికి, మురుగుదొడ్లు నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందోనని అంచనాలు వేసి బడ్జెట్ కోసం రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయానికి ఫైల్ పంపుతాం.

రైతులకు విరివిగా రుణాలు అందించండి

-కలెక్టర్ బసంత్‌కుమార్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 06, ప్రభాతవార్త ప్రతినిధి:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలౌతున్న వివిధ రకాల పథకాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను బ్యాంకర్లు త్వరితగతిన చేరుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు

మిగతా 4లో...

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది

-రాష్ట్ర ప్రజలు ఒన్స్‌మోర్ జగనన్న అంటున్నారు

-ప్రజాసంక్షేయయాత్రలో మంత్రి ఉషాశ్రీచరణ్

ఎమ్మెల్యే కేతిరెడ్డికి తిలకం దిద్దుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్

పెద్దపప్పూరు, మార్చి 6 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపట్టిన ప్రజాసంక్షేమయాత్ర కార్యక్రమానికి సోమవారం రాష్ట్ర స్రీ శిశుసంక్షేమశాఖమంత్రి ఉషాశ్రీచరణ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్న పాదయాత్రకు

మిగతా 4లో...

భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటెయ్యాలని విస్తృతప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామంలో సచివాలయం, ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డిలు ఉపాధ్యాయులను, సచివాలయ సిబ్బందిని, గ్రామంలోని పట్టభద్రుల ఓటర్లను కలసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఓటు వేయాలని, ఆయన గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు వెంకటేషులు, బండారు వెంకటేషులు, రామాంజినేయులు, గొల్ల కిష్టప్ప, పాతలింగ, చిక్కన్న, క్యాతప్ప, శివన్న, సాకే రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

పచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

శెట్టూరు, మార్చి 6 ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మంపల్లి, మాకొడికి గ్రామాలలో సోమవారం పలువురు పట్టభద్రులు ఓటర్లను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి తరుపున పోటీ చేయుచున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించి, అలాగే పట్టభద్రుల ఓటర్ల జాబితాను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ టిర్ తిప్పేస్వామి పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు, ప్రధానకార్యదర్శి ఆదిశేషు, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఇమ్రాన్‌ఖాన్, మాజీ బిసి సెల్ అధ్యక్షులు నగేష్‌యాదవ్, లక్ష్మంపల్లి గ్రామ క మిటీ అధ్యక్షులు బజ్జప్ప, ఉప సర్పంచు గురుమూర్తి, బద్రి, వీరాంజి, వన్నూరుస్వామి, మాకొడికి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు, చంద్రనాయక్, మాజీ ఎంపిటిసి తిప్పరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడపిల్ల చదువు అవనికి వెలుగు

బాలికలు సమాజంలో ఎలా రాణించాలన్న దానిపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

శెట్టూరు, మార్చి 6 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా శెట్టూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మండల వైద్యాధికారి డాక్టర్ వేణు కార్తికేయ ఆధ్వర్యంలో బాలికలకు సమాజంలో రాణించాలంటే ఏ విధంగా నడుచుకోవాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ..ప్రతి బాలిక చిన్న నాటి నుంచి ఉన్నత విద్య అభ్యసించాలని, సమాజంలో గుర్తింపు పొందేలా బాగా చదువుకోవాలని, ఆడపిల్ల చదివితే ఆ ఇంటికే కాకుండా అవనికి కూడా వెలుగు కలుగుతుందని వివరించారు.ప్రతి ఆడపిల్ల బాగాచదువుకుని మంచి ఉద్యోగం తెచ్చుకుని జీవితంలో స్థిరపడిన తరువాతే వివాహం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ మాట్లాడుతూ.. బేటీ పడావో బేటీ బచావో అని ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రం స్థాయి నుంచి వివాహం జరిగే వరకు ఆడ పిల్లల కోసం వివిధ రకాల పథకాలు చేపడుతూన్నయని వారి రక్షణ కోసం దిశ లాంటి అనేక రకాల యాప్‌లు అందుబాటులోకి తీసుకుని వచ్చాయని ప్రతి అమ్మాయి ఎన్నిక రకాల సమస్యలు ఉన్నా భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శోభాలత, సూపర్‌వైజర్ లీలావతి, ఉపాధ్యాయురాలు మంజుల, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలి వెళ్లిన ఎమ్మార్పిఎస్ నాయకులు

పాదయాత్రకు బయల్దేరి వెళ్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

శెట్టూరు, మార్చి 6 ప్రభాతవార్త : మాదిగల సంగ్రామ రెండవ విడత పాదయాత్రకు శెట్టూరు మండలం ఎమ్మార్పిఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఇందులో భాగంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని నిరశిస్తూ ఈ పాదయాత్రను మందకృష్ణ మాదగ ఆదేశాల మేరకు ఈ పాదయాత్రను జాతీయ ఉపాధ్యక్షులు తిరుపాల్ మాదిగ, అనంతపురం జిల్లాకు కన్వీనర్లు సూచనల మేరకు ఈ పాదయాత్ర చేపట్టడం జరిగింది. అలాగే ఏబిసిడి వర్గీకరణ సాధనకై ప్రతి మాదిగ ముందుండి పోరాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏప్రిల్ నాల్గవ తేది రాష్ట్ర రాజధాని అయిన విజయవాడలో భారీ నిరసన కార్యక్రమంలో ప్రతి మాదిగ పౌరుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి తాలూకా కన్వీనర్లు అనంపల్లి రామన్న, యాటకల్లు రామ్మూర్తి, కనుకూరు శివ, చిత్తూరు మండల గౌరవ అధ్యక్షులు మారెన్న, గౌరవ సలహాదారుడు కరిడిపల్లి తిమ్మప్ప, అనంపల్లి రామాంజినేయులు, కృష్ణాపురం మారుతి తదితరులు పాల్గొన్నారు.

భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ప్రథమ ఓటువేసి గెలిపించండి సర్పంచ్ వనిత

ప్రచారం చేస్తున్న సర్పచ్ మల్లెల వనిత

బ్రహ్మసముద్రం మార్చి 06 ప్రభాతవార్త, : మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో ఉమామహేశ్వరనాయుడు ఆదేశాల మేరకు సర్పచ్ మల్లెల వనిత అధ్యక్షతన ఎంయల్సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తెదేపా అభ్యర్థికి ప్రథమ ఓటు వేసి గెలిపించాలని గ్యాడ్యూఏట్ దగ్గరకువెళ్ళి ప్రచారం నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్ బాలకిషన్

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 06 ప్రభాతవార్త, : మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ బాలకిషన్, ఎంపిడీఓ వెంకట్‌నాయుడు, యంఈఓ ఓభుళపతి,పిఆర్ జేయి విజయ క్రిష్ణతో కలిసి సోమవారం కేంద్రాన్ని పరిశీలించారు ఓటర్లకు ఎటువంటి అటంకం లేకుండా సదుపాయాలు చేసేందుకు కృషిచేస్తామని అన్నారు.అనంతరం ఎంఈఓ ఓబుళపతి మండలంలోని సంతే కొండాపురం,గుండిగానిపల్లి, భైరవానితిప్ప,పాలవెంకటాపురం గ్రామాలలో టీచర్స్,గ్రాడ్యూఏట్‌లకు ఎన్నికలు సమయంలో ఓటు వినియోగించుకొనే విదానంను వివరించారు.

మండలానికి చేరుకున్న సామాజిక తనికీ బృదం

బ్రహ్మసముద్రం మార్చి 06 ప్రభాతవార్త, : మండలంలోని యంఎన్‌ఆర్‌జీయస్ పథకంలో భాగంగా 16వ విడత సామాజిక తనికీలో భాగంగా 01,04,2021నుండి 31,03,2022 వరకు జరిగిన పనులకు సంభందించి పనులను పరిశీలించడానికి సామాజిక బృధం మండలానికి చేరుకున్నట్టు ఏపిఓ అప్పస్వామి తెలిపారు.

కన్నులపండువగా కళ్యాణోత్సవం

-అధిక సంఖ్యలో హాజరైన భక్తులు


కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు మొదలయ్యాయి. శ్రీదేవి, భూదేవి నడుమ కొలువుదీరిన నారసింహుడి కళ్యాణానికి సేవా కర్తలుగా కరే దంపతులు వ్యవహరించారు. అభిజిత్ ముహూర్తంలో మాంగళ్యదారణ కార్యక్రమం భక్తుల ఎదుట శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు స్థానిక వైసిపి నాయకులు దివాకర్‌రెడ్డి, స్వచ్ఛందంగా మరికొందరు అన్నసంతర్పణ చేశారు. వైసిపి యువనాయకులు రామకృష్ణారెడ్డి భక్తులకు లడ్డులను పంపిణీ చేశారు. అనంతరం స్వామివారి ఆలయం సేవాకర్తలుగా వున్న పుట్టరామన్న కుటుంబీకులు సోమవారం సాయంత్రం పంచకలశాలను మెయిన్‌రోడ్డు గుండా ఊరేగింపుతో రథంపైకి అమర్చారు. మంగళవారం మధ్యాహ్నం రథోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీవారు తెలిపారు. మండల వ్యాప్తంగా భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావ్చాల్సిందిగా వారు కోరారు.

కలశాలను మోసుకెళుతున్న దృశ్యం

సమాచారహక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం సమాచారహక్కు చట్టం -2005పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం సమాచారం హక్కు ఐక్యవేదిక శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మురంపల్లి శివకుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సోమశేఖర్ మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం అనేది ప్రజల చేతిలో వజ్రాయుధం అని కొనియాడారు. ఈ చట్టాన్ని ప్రజలు ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థినీ, విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ అశ్వర్థరెడ్డి, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఎంఎల్‌సి వెన్నపూస రవీంద్రారెడ్డికి ప్రథమ ఓటువేసి గెలిపించాండి

ఎంయల్‌సి ప్రచారం చేస్తున్నదృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 06 ప్రభాతవార్త, : వైసీపి ఎంయల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలిపించాలంటు ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, కన్వినర్ బసవరాజు అధ్యక్షతన మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం,ఎంపిడీఓ కార్యాలయం,పోలీస్ స్టేషన్,కేజిబీవి,హైస్కూల్ తదితర కార్యాలయాల్లోని అధికారుల దగ్గరకువెళ్ళి వెన్నపూస రవీంద్రారెడ్డికి ప్రథమ ఓటువేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,వైస్ ఎంపిపి వెంకటానాయక్,సర్పంచ్‌లు తలారి గోవిందప్ప, శెట్టిగారి మంజునాథ,అదినారాయణరెడ్డి,పాలబండ్ల చంద్రశేకర్,నజీర్, గంగాధర,తదితరులు పాల్గొన్నారు.

ఐదవ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కుందుర్పి, మార్చి 6 ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఐదవ తరగతి ప్రవేశానికి విద్యార్థులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ యు.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. 2023-24 సంవత్సరానికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులను ప్రవేశ పరీక్షల ద్వారా ఎంపికైన వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వవరాలకు 8919678755కు సంప్రదించాలన్నారు.

లేత దూడల ప్రదర్శన

రైతులతో మాట్లాడుతున్న పశువైద్య అధికారులు

బొమ్మనహాళ్, మార్చి 6 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉంతకల్లు క్రాస్ వద్ద సోమవారం పలు గ్రామాలకు చెందిన రైతులు లేత దూడల ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ టి.వి.సుధాకర్ వారితోపాటు కణేకల్ ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ నాంచారయ్యలు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలోగల పశువులకు కృత్రిమ గర్భాదారణ చేయడం వల్ల 95 శాతం ఆడ దూడలు పుట్టే అవకాశం ఉందని, 5 శాతం మాత్రమే మగ దూడలు పుట్టే అవకాశాలు ఉన్నాయని, సైన్స్ నిర్దారించినట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని పాడి పశువుల రైతులు సద్వినియోగం చేసుకుని పాడిని పెంపొందించుకోవడానికి, ఆదాయం పెంపొందించుకోవడానికి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. లేత దూడల యజమానులకు బహుమతులు, క్యాల్సియంతోపాటు టానిక్‌లు, నెట్టెల నివారణ మందులు ఉచితంగా అందజేశారు. 55 లేత దూడలు, 10 పాడి పశువులకు పరీక్షలు నిర్వహించి రైతులకు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బొమ్మనహాళ్ వైద్యాధికారి వెంకటరెడ్డి, పశువైద్య సిబ్బంది అనిల్, నరేష్, బాలాజీ నాయక్, గోకుళ మిత్ర సిబ్బంది బసవరాజు, రాజప్ప, వారితోపాటు పాడి పశువుల రైతులు పాల్గొన్నారు.

గౌరవ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదేశాలతో..

ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న దృశ్యం

కుందుర్పి, మార్చి 6 ప్రభాతవార్త : ఈ నెల 13వ తేది జరగన్ను పశ్చిమ రాయలసీమ వైఎన్ఆర్‌సిపి బలపర్చిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను, ఉపాధ్యాయులను కుందుర్పి మండలంలో మహంతపురం గ్రామంలో సచివాలయం, పాఠశాలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ పాలాక్షి, సర్పంచులు జగన్, గంగాధర్, ప్రభాకర్‌రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ రాము, ఎంపిటిసి ఈరన్న, సచివాలయ కన్వీనర్ కదరంపల్లి అంజి, బెస్తరపల్లి రవి, రఘు, ఈరన్న, నాగభూషణ, ఓటు వేయాలని కోరారు.

పోలింగ్ బూతుల పరిశీలన

పోలింగ్ బూతులను పరిశీలిస్తున్న అధికారులు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : ఈ నెల 13న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు పోలింగ్ బూతులను సందర్శించి గదుల సౌకర్యం తదితర అంశాలను పరిశీలించారు. సోమవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబందించిన రెండు బూతులను ఇన్‌ఛార్జ్ తహశిల్దారు బసవకుమార్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి తనిఖీ చేశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. పోలింగ్ బూత్‌లు ఓటర్లకు అనుకూలంగా ఉన్నాయ అన్న అంశాలను పరిశీలించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ పోలింగ్ బూతుల్లో నెట్ పనిచేస్తుందా లేదా సిసి కెమరాల పనితీరు గదుల విశాలం, విద్యుత్తు సౌకర్యం లాంటివి తనిఖీ చేశామన్నారు. ఓటర్లు ఇబ ంది పడకుండా సౌకర్యాలు కల్పించి ప్రశాంతమైన వాతవరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపడుతామని వారు తెలిపారు. వీరితో పాటు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీశ:కర్, మండల ఇంజనీరు లక్ష్మినారాయణ ఉన్నారు.

పశుగ్రాసం దగ్ధం రెండు లక్షలు నష్టం

దగ్ధమవుతున్న గడ్డి వాములను ఆర్పుతున్న గ్రామస్థులు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : మండలం హెచ్.సిద్దాపురం గ్రామంలో గడ్డివాములకు నిప్పంటుకున్న ఘటనతో రెండు గడ్డివాములు పూర్తిగా అగ్నికి ఆహుతికాగా మరో గడ్డివాము పాక్షికంగా కాలింది. సోమవారం సాయంకాలం ప్రమాదవశాత్తు గ్రామానికి రెండిన రైతు హేమారెడ్డి గడివాములో ఈ ఘటన జరగడంతో పశువులకు గ్రాసం లేకపోగా రూ. 2 లక్షల దాకా నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయారు. సంఘటన సమాచారం అందుకున్న వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి అగ్నిమాపక శాఖకు చరవాణి ద్వారా సమాచారం అందించి రప్పించారు. అది సంఘటన స్థలంకు చేరుకునే లోగా రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్నిమాపకం దళం సిబ్బంది మూడవ గడ్డివామి కాలకుండ మంటలను అదుపుచేసి ఆర్పి వేశారు. పశువులకు పశుగ్రాసం కొనుగోలుకు ప్రభుత్వం తమకు ఆర్థిక సహాయం కల్పించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

హిందూపురం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సోమవారం హిందూపురం అప్‌గ్రేడ్ పోలీసులు పట్టుకున్నారు. సిఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల మేరకు హిందూపురం రూరల్ ప్రాంతంలో తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్కడి నుండి కర్నాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తుండగా కొటిపి చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు నిర్వహించి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 25 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

పోలింగ్ బూత్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్, తహశీల్దారు

పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 6 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం కళ్యాణదుర్గం పురపాలక సంఘం పరిధిలో స్థానిక జడ్పిహెచ్ఎస్ (నార్త్) స్కూల్‌లో పోలింగ్ స్టేషన్‌లను ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేషులు, తహశీల్దారు సెక్టోరియల్ ఆఫీసర్, పోలీస్ సిబ్బందితో కలిసి జడ్పిహెచ్ఎస్(నార్త్) స్కూల్‌లో గల గదులను, పరిశీలించి పోలింగ రోజున ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్ల గురించి చర్చించారు.

పోలింగ్ బూతును పరిశీలించిన ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి

పోలింగ్ బూతును పరిశీలిస్తున్న కళ్యాణదుర్గం ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి

బెలుగుప్ప, మార్చి 6 ప్రభాతవార్త : మండలంలో పోలింగ్ బూతులను పరిశీలించిన కళ్యాణదుర్గం ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో 756ఓట్లు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని వచ్చిన ఓటర్లందరికీ ప్రతి ఒక్కరూ పోలింగ్ బూతులో ఉండే ఏజెంట్లను పరిశీలించి ఓటు వేయాలని ఎలాంటి అభద్రత లేకుండా ఓటర్లను వేసి పంపించాలని తహశీల్దారు ఈశ్వరయ్య శెట్టికి, ఆర్ఐ నగేష్‌బాబు, మండలంలో పని చేసే విఆర్ఓలకు తెలియజేశారు.

పోలీస్ స్పందనకు 41 అర్జీలు

పిడిపి2. స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పి, ఎఎస్పిలు

పుట్టపర్తి, మార్చి 06, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎస్పి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 41 ఫిర్యాదులను స్వీకరించారు. ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్పి రామకృష్ణప్రసాద్‌లకు ఫిర్యాదలు అందజేశారు. ప్రతి ఒక్కరూ నేరుగా తమతమ సమస్యలను ఎస్పి, ఎఎస్పిలకు వినతించారు. ముఖ్యంగా కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు, సైబర్ క్రైం, రస్తావివాదాలు, భూ వివాదాలు, ఆర్థికనేరాలు, సైబర్ నేరాలు వంటి పలు సమస్యలను వారికి విన్నవించారు. న్యాయస్థానాల్లో ఉన్న విషయాల పట్ల కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాని ఆదేశించారు. పోలీస్ పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని, స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆమిద్యాల జెడ్పీ హైస్కూల్‌లో ల్యాబ్ ఆన్ బైక్, సైన్సు ఎగ్జిబిషన్

-టాటా పవర్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌చే నిర్వహణ

సైన్సు ఎగ్జిబిషన్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం టాటా పవర్, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'ల్యాబ్ ఆన్ బైక్' (బండిపై ప్రయోగశాల) కార్యక్రమం అందరినీ ఆకట్టుకొని ఆలోచింపజేసింది. కార్యక్రమానికి మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప, టాటా పవర్ సీఎస్ఆర్ హెడ్ రామనగౌడ్, సుధాకర్, అగస్త్య ఫౌండేషన్ ఏరియా మేనేజర్ దశరథ, మోహన్, ఐఎంటీ ఆనంద్, ఇన్‌స్ట్రక్టర్ ఇందులు ముఖ్య అతిథిగా హాజరుకాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.నాగమంజుల అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు ల్యాబ్ ఆన్ బైక్‌ను, పాఠశాల స్థాయి సైన్సు ఎగ్జిబిషన్‌ను, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు పోషక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అగస్త్య ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు యం.రామమోహన్, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసులు, సి.పద్మజ, ఎస్.రేణుకాదేవి, ఎస్.ఫయాజున్నీసాబేగం, బండి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ శ్రేణులు

ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు కోసం ముమ్మర ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వైసీపీ శ్రేణులు

రొద్దం, మార్చి 6 ప్రభాతవార్త : మండలం పరిధిలోని గోనిమేకులపల్లి, రెడ్డిపల్లి, దొడగట్ట చెరుకూరు పెద్ద మంతూరు తదితర గ్రామాల్లో ఎమ్మెలే ్య మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి. నారాయణరెడ్డి, సంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు మారుతిరెడ్డి, సచివాలయాల సమన్వయకర్త ఆర్ఎం రవిశేఖర్‌రెడ్డి పలువురు సర్పంచులు ఎంపిటిసిలు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయా గ్రామాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, స్కూల్స్ సచివాయాలయాలకు వెళ్లి ఓటు హక్కు కలిగిన పట్టభద్రులను కలిసి మొదటి ప్రధాన్యత ఓటు వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించి ఆఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో వైసీపీ శ్రేణులు దూసుకుపోతూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి ముమ్మర ప్రచారం

హేమావతిలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, మార్చి 6 ప్రభాతవార్త : మండల పరిధిలో హేమావతి గ్రామం నందు సచివాలయం ఉన్నత పాఠశాలల్లో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్‌కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు దేవరాజ్ యాదవ్,ఎంపిపి రాధమ్మ తదితరుల సమక్షంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అదే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకోర్చి రాష్ట్ర అభివృ

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - టిడిపి రాష్ట్ర పరిశీలకులు చోళ్ల సతీష్‌బాబు, చెల్లుబోయిన శ్రీనివాస్

అనంతపురం అర్బన్, మార్చి 6 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ తేదేపా అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపు నిచ్చారు. సోమవారం టిడిపి రాష్ట్ర పరిశీల కులు బోళ్ల సతీష్‌బాబు, చెల్లుబోయిన శ్రీనివాస్‌లతో కలిసి గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాచారం నిర్వహిం చారు. పెన్నార్ భవనం తోపాటు, ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ, సెరికల్చర్, బిసి వెల్ఫేర్ ఆఫీసులలో ప్రచారం నిర్వహించి తేదేపా అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. అధికారంలో ఉన్న ప్పుడు రాష్ట్రంలో ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతి ఇచ్చామన్నారు. ఎన్నికల్లో దోపిడి సొమ్ముతో ఓటర్లను ప్రలోభపెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడాని చూస్తున్నారని, పట్టభద్రులు తమ చైతన్యంతో వైకాపా ప్రలోభాలు తిప్పికొట్టి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

టిడిపి రాష్ట్ర పరిశీలకులు చోళ్ల సతీష్‌బాబు, చెల్లుబోయి శ్రీనివాస్ :

ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయం ఖాయమని రాష్ట్ర పరిశీలకులు బోళ్ల సతీష్‌బాబు, చెల్లుబోయిన శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలో ప్రచారం జోరుగా సాగుతోందని ఇప్పటి వరకు 19వేల మంది గ్రాడ్యుయేట్ అభ్యర్థులను కలవడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకంగా ఉందన్నారు. జిల్లాలోని గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మారుతికుమార్‌గౌడ్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, ముక్తియార్, సుధా కర్ యాదవ్, కూచి హరిప్ర సాద్, గుర్రం నాగభూషణ, వంకదారు వెంకట కృష్ణ, ఎస్ఎం బాషా, వడ్డే మురళీ కృష్ణ, చిరోళ్ల రామాంజినేయులు, దూదే కుల రఫి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తన

ప్రశ్నించిన బాధితులపై ఎదురు దాడి - అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టిన బాధితులు - అనంతపురంలోని శ్రీ చైతన్య టాలెంట్ స్కూల్‌లో ఘటన - టూటౌన్ పోలీసు స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఓ ఉపాధ్యాయుడు ఓ విద్యార్థి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. జరిగిన ఘటనలపై ప్రశ్నించిన బాధితులపై ఎదురుదాడికి పాల్పడటం జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే. ... అనంతపురం పట్టణం మల్లీశ్వరరోడ్డులోని శ్రీ చైతన్య టాలెంట్ స్కూ ల్‌లో పనిచేస్తున్న టీచర్ ప్రభంజనం అక్కడే మహిళా టీచర్‌తో అక్రమ సంబంధం పెట్టుకుని సెల్‌ఫో న్లలో చాటింగ్ చేస్తున్నాడని, ఈ విషయం తెలుసుకున్న ఆ మహిళా టీచర్ భర్త తన భార్య సెల్‌ఫోన్‌లోని చాటింగ్‌లు చూసి భార్యను వదిలేశాడు. ఆ మహిళా టీచర్ కుమార్తె అదే స్కూల్లో 7వ తరగతి చదువుతుంది. ఆ విద్యార్థిని తన నాన్న లేరనే బాధ పడుతుంటే ఆ టీచర్ దగ్గరకు పిలుచుకుని నేను కూడా మీ నాన్న మాదిరిగానే చూసుకుంటానని మాయమాటలు చెప్పి అసభ్యంగా ప్రర్తించినట్లు సమాచారం. బాధిత విద్యార్థిని తాను ఆ స్కూల్‌కి వెళ్ళనని తన మామ, బంధువులకు చెప్పడం జరిగింది. ఎందుకు ఇలా చెబుతుందని అడగగా... జరిగిన విషయం మొత్తం చెప్పింది. అప్పుడు బాధిత విద్యార్థినితో పాటు మామ, బంధువులు కలిసి పాఠశాలకు వెళ్ళి ఆ టీచర్‌ను పశ్నించగా ఎదురుదాడి చేయడం జరిగింది. దీంతో బాధితులు పాఠశాల ఎదుటే బైఠాయించి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళారు. బాధిత విద్యార్థిని ఫిర్యాదు మేరకు టీచర్‌పై ఫోక్సో కేసు, దాడి చేసిన ఇతర సిబ్బందిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ ఘటనపై బాధితులు డీఈవో ఆఫీసులో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆ ప్రైవేట్ స్కూల్లో గతంలో కూడా అనేక ఘటనలు చోటు చేసుకున్నాయని, సంబంధిత అధికారులు గట్టి చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని బాధితులు ఆరోపించారు.

ఆందోళన చేస్తున్న బాధితులు

ప్రజల దాహార్తిని తీర్చలేని దరిద్ర ప్రభుత్వం మాకెందుకు

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య

అనంతపురం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

నగరంలోని 10వ డివిజన్ ప్రాంతంలోని మున్సిపల్ కార్పోరేషన్ వాటర్ ప్లాంట్‌లో 15 రోజులుగా మోటార్లుచెడిపోవడంతోత్రాగడానికి మంచి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ లింగమయ్య పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఫెర్రర్ కాలనీ మూసివేసిన వారట్ ప్లాంట్ వద్ద స్థానిక ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 రోజులుగా వాటర్‌ప్లాంట్ మోటార్లు మరమ్మత్తుకు గురికావడంతో ఆ ప్రాంతంలో తాగునీరు కరువైందని అసహనం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ కమిషనర్‌కు పలు మార్లు విన్నవించినా పట్టించుకున్న పాపన పోలేదని ఘాటుగా విమర్శించారు. డివిజన్ పరిధిలోని ఫెర్రర్ కాలనీ, భవానీ నగర్, కృష్ణదేవ రాయ నగర్, రాజమ్మ కాలనీ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రజా ప్రతినిధులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వెంటనే వాటర్ ప్లాంట్ మోటార్లను రిపేరు చేయించి ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి సూర్య నారాయణ, సహాయ కార్యదర్శి నరసింహా మూర్తితోపాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలియజేస్తున్న ప్రజలు

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి.. అభివృద్ధికి పాటుపడండి

- టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి

పామిడి, మార్చి 06 ప్రభాతవార్త

టిడిపి పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని ఆపార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పట్టబద్రులను కోరారు. పామిడి గ్రామ పంచాయతీ పరదిలోని 13, 14వ వార్డుల్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పట్టబద్రులను కలిసి మీ అమూల్యమైన ఓటును భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి వేసి ఆయన గెలుపులో బాగస్వాములు కావాలని అభ్యర్థించారు. గత ఎన్ని కల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన వెన్నపూస గోపాల్‌రెడ్డి సాధించిన ప్రగతి శూన్యం అంటూ కేవలం తన స్వప్రయోజనాల కోసం అధిక ప్రాధాన్యతను ఇచ్చారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. భవిష్యత్తు టిడిపిదేనని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపడుతా రని తెలియజేస్తూ రాయలసీమ ప్రాంతా నికి చెందిన అన్నివర్గాల సమస్యలపై టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగో పాల్‌రెడ్డి అపార అనుభవాన్ని ఘడించారని అందువల్ల విద్యా వంతులు చైత న్యమై ఆయనను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్నవరం మహబూబ్‌బాషా, అడ్వకేట్ శ్రీనివాసులు, కుమార్, శ్రీరాములు, నల్లబో తుల శ్రీరాములు, లోకేష్, మస్తా న్, రసూల్, బాబా, రమణ, తిమ్మప్ప, రాము, నాగరాజు, నాగేంద్ర, జిలాన్, షేక్షావలి తదితరులు పాల్గొ న్నారు.

.భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్న బొల్లు శ్రీనివాసరెడ్డి

ఘనంగా లక్ష్మినరసింహస్వామి మూడవ వార్షికోత్సవ మహోత్సవం

రాప్తాడు, మార్చి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బిసి కాలనీలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్మించుకున్న లక్ష్మినరసింహస్వామి ఆలయం మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల క్రితం ఆలయాన్ని గ్రామ ప్రజల సహకారంతో నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి నరసింహులు, తలారి బాలరాజు, లక్ష్మి నారాయణ, కరివేసప్ప, సాకే నాగభూషణ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

రాప్తాడులో వెలసిన లక్ష్మినరసింహస్వామి

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి - ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి, మార్చి 06 ప్రభాతవార్త

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సాధి. స్తున్న ప్రగతిని చూసి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలిపిం చాలంటూ సోమవారం మండల పరిదిలోని ఖాదర్‌పేట, ఓబుళాపురం, దేవరపల్లి, జి.కొట్టాల, కాళాపురం గ్రామాల్లోని పట్టబద్రుల ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసం క్షేమమే ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటినీ నేరుగా ప్రజల ధరికే చేరుస్తున్నారని అందువల్ల వారంతా ఉన్నారని తెలియజేశారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే పచ్చిమ రాయలసీమ పట్టబద్రుల స్థానం నుండి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డితో రాష్ట్రంలోని పార్టీ పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులందరినీ గెలిపించాలని పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆర్.సి. వెంకట్రామిరెడ్డి, ఎన్నారై కుమార్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రమణారెడ్డి, జోజోడే కుమార్, మూలి నాగేశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డి, నక్కా ఓబుళేసు తదితరులు పాల్గొన్నారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతున్న దృశ్యం

స్పందన పిటీషనర్ల సమస్యలకుచట్టపరిధిఓ ప్రాపర్‌గా పరిష్కారం చూపండి - జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగి నెల్లి సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 74 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలు తమ బాధలు, సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని పిటీషన్లు అందజేశారు. ప్రతి పిటీషనర్‌తో జిల్లా ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడారు. భూతగాదలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, చిన్నచిన్న రస్తా వివాదాలు, తదితర సమస్యలను విన్నవించారు. చట్టపరిధిలో సమస్య లకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. దేవా చారిటబుల్ ట్రస్టు సహకారంతో భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

పిటీషన్లను పరిశీలిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

భారీగా మొబైల్ ఫోన్లు బాధితులకు అందజేత

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసులు ఈ వారం రోజుల్లో రికవరీ చేసి జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి చేతుల మీదుగా బాధితులకు 196 మొబైల్ ఫోన్లను అందజేశారు. ఇందులో ఇతర రాష్ట్రాలు/ఆపంతాలకు ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా ఉచితంగా డోర్ డెలివరీ కోసం 06 ఫోన్లను పంపించారు. ఇప్పటి వరకు ఇతర రాష్ట్రాలు, ప్రాంతాలకు పంపినవి మొత్తం 86 కాగా ఇప్పటి వరకు ఈ సేవలను కొనసాగించినప్పటి నుంచి 5,644 మొబైల్స్‌ను రికవరీ చేశామని, వీటి విలువ దాదాపు 9.15 కోట్లు ఉంటుందని తెలియజేశారు. ప్రతి వారం తరహా ఈరోజు మొబైల్ ఫోన్లను అందుకున్న ప్రజలు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఎస్పీతోపాటు అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, టెక్నికల్ విభాగం ఎస్సై సుధాకర్‌యాదవ్, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి రికవరీ చేసిన మొబైల్ పోన్లను అందుకునేందుకు వచ్చిన బాధిత ప్రజలు పాల్గొన్నారు.

రికవరీ మొబైల్స్‌ను అందజేస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అభ్యర్థి పేరు ఎదురుగా అంకెలతో ఓటు వేయాలి - ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై అవగాహణ

పామిడి, మార్చి 06 ప్రభాతవార్త

పట్టబద్రులు, ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్‌గా గుర్తింపబడిన వారంతా ఎవరికైతే ఓటు వేయాలనుకుంటున్నారో వారి పేరు ఎదురుగా అంకెలతో గుర్తించాలని ఈఓఆర్‌డి శశికళ పేర్కొన్నారు. ఈనెల 13న జరుగనున్న కడప, అనంతపురం, కర్నూల్ పట్టబద్రులు, ఉపద్యాయ నియోజ కవర్గాల నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికల కోసం రూపొందించిన సిబ్బందికి ఎన్నికల ఓటింగ్ ప్రక్రియపై సోమవారం పామిడి మదీన ఏరియా-2, పి.కొండిపురం సచివాలయాల్లో అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాద్యాయులు అటు పట్టబద్రులు, ఉపాద్యాయ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకునేందుకు అర్హులు అన్నారు. ఉపాద్యాయ ఎన్నికల బ్యాలెట్ పేపర్ పింక్, పట్టబద్రుల ఎన్నికల బ్యాలెట్ పేపర్ వైట్ కలర్‌లో ఉంటాయని తెలియజేస్తూ ఉపాద్యాయ ఓటింగ్ సమయంలో ఓటర్ ఎడమచేతి మద్యవేలు, పట్టబద్రు ల ఓటింగ్ సమయంలో ఓటర్ ఎడమచేతి చూపుడు వేలుకు ఇండెల్‌బుల్ ఇంకుతో మార్కు వేయబడుతుందన్నారు. ఇదేక్రమంలో ఓటర్ ఎలా ఓటు వేస్తే ఓటు చెల్ల బాటు అవతుంది.. ఎలా ఓటు వేస్తే చెల్లుబాటు కాదో ప్రయోగా త్మకంగా అవగాహణ కల్పించారు. సచివా లయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌పై అవగాహణ కల్పిస్తున్న ఈఓఆర్‌డి శశికళ.

అదైర్య పడకండి అండగా ఉంటాం

రాప్తాడు, మార్చి 6 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం గ్రామానికి చెందిన చిట్రా నారాయణ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాప్తాడు నియోజకవర్గ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరావర్శించి వారికి అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యంచెప్పడం జరిగింది.

మృతునికుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి

- టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మిప్రసాద్

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, మార్చి 6 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మిప్రసాద్ పట్టభద్రులను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం పట్టణం ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచన మేరకు, క్లస్టర్ ఇన్‌చార్జ్ గుర్రం నాగభూషణం సలహా మేరకు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా సోమవారం పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించాల్సిందిగా అనంతపురం పట్టణం బోయ వీధిలో పట్టభద్రుల ఓటర్లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20వ ఏరియా ఇన్‌చార్జ్ అండ్ టిడిపి డాక్టర్ సెల్ స్టేట్ సెక్రెటరీ డాక్టర్ పిఎం లక్ష్మిప్రసాద్, 21వ ఏరియా ఇన్‌చార్జ్ చెరుకు తోట పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులను సత్కరించిన బిసి రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, మార్చి 6 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులను వైసిపి నేత బిసి సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బిసి రమేష్‌గౌడ్ సోమవారం ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్‌క ఆంగ్రెస్ ఫార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, యువజన విభాగం అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవిలను పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. అనుబంధ సంఘాలు నిర్వహించే కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా బిసి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మహిళా విభాగం నగరాధ్య క్షురాలు కృష్ణవేణి, వైసిపి నాయకులు పట్టుబడి తానీష తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ సంఘాల అధ్యక్షులను అభినందిస్తున్న బిసి రమేష్‌గౌడ్

సంక్షేమ పథకాలు రద్దు చేసి మసం చేశారు

- సమ్మిట్ సరే సంక్షేమం చూడండి : సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేసి నిలువున మోసం చేశారని, ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండి పడ్డారు. సోమవారం దామోదరం సంజీవయ్య భవన్‌లోని ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ కార్యాలయాల ముందు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను తిరిగి ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ జేఏసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లకు ఇప్పటి వరకు నిధులు విడుదల చేయలేదంటే ఎస్సీ, ఎస్టీలను మోసం చేసినట్లేనన్నారు. ఎన్ఎస్ఎఫ్‌డిసి.ఎన్ఎస్‌టిఎఫ్ డిసి.వృత్తి ఉపాధి, బ్యాంక్ సహకార రుణాలు, భూమి కొనుగోలు పథకం కనిపించకుండా పోయాయన్నారు. లీడ్ క్యాప్ పరిశ్రమను పునరుద్ధరించాలని, విలువైన ఆస్తులు వృథా కాకుండా చూడాలని కోరారు. ఆర్భాటంగా సమ్మిట్ విశాఖలో ప్రచారం చేశారని ప్రయోజనం ఏమిటో త్వరలోనే తేటతెల్లం అవుతుందన్నారు. వేల కోట్లు ఎగవేసిన వారిని పట్టించుకోరు కానీ పేదలపై ప్రతాపమన్నారు. కేంద్ర ప్రభుత్వ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం సూలు పేరుతో రాసి రంపాన పెడుతున్నారన్నారు. రద్దుచేసిన సంక్షేమ పథకాలను సాధించుకోవడానికి ఎస్సీ, ఎస్టీలు పోరాటాలకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు రేకలకుంట రామాంజినేయులు, బండమీదపల్లి సంజీవరాయుడు, మందుగుపల్లి లక్ష్మినారాయణ, రామకృష్ణ, బండారు శ్రీరాములు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నగరూరు రాఘవేంద్రను గెలిపిద్దాం

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నగరూరు రాఘవేంద్రను గెలిపిద్దాని శింగనమల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ రవిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లోని తహశీల్దారు కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, ఆరోగ్య కేంద్రం మహిళా మండలి కార్యాలయాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్సీ కో కన్వీనర్ మిట్టా రాజా, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి కుంచెపు గంగాధర్, బిజెపి గార్లదిన్నె మండల ఉపాధ్యక్షులు గోపాల్, బిజెపి నాయకులు మర్తాడు రాజు, ముకుందాపురం జెన్నే ఓబులప్ప తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నేతలు

టిడిపి బలపర్చిన భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించండి

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, టూమెన్ కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడుల, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, రవి శంకర్, చిన్న లింగన్న, నారాయణస్వామి, జింకల వెంకటరమణ, నరసింహులు, ఎరిస్వామి, నాగేంద్ర, నరేష్‌కుమార్, ఎం.ఆదినారాయణ, బండి పరుశురామ్, బండి దైవయత్నం, మహ్మద్‌గౌస్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలప్రచారం చేస్తున్న టిడిపి నేతలు

ప్రశ్నించే వ్యక్తికి ఓటేద్దాం

- అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

ఎన్నికల ప్

ఎమ్మెల్సీ ఓట్ల అభ్యర్థన

ఎంఎల్సీ ఎన్నికల సందర్భగా జ్యోతిబా పూలే పాఠశాలలో ఎమ్మెల్యే కాపు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

శాసన మండలి ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. పట్టభద్రులు, ఉపాధ్యాయ అభ్యర్థుల గెలుపుకు ఆయా పార్టీల నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. బుధవారం డి.హిరేహాళ్ మండల పరిధిలో రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైకాపా శ్రేణులతో కలసి విస్తృత ప్రచారం చేశారు. మండల పరిధిలోని డి.హిరేహాళ్, పులకుర్తి, సోమలాపురం, గొడిసేలపల్లి తదితర గ్రామాల్లో పట్టభద్రులు, ఉపాధా యులను కలుసుకుని తమ పార్టీ శాసన మండలి అభ్యర్థులకు మీ మొదటి ఓటు ప్రాధాన్యత కల్పిం చాలని అభ్యర్థించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూసల రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.వి. రామచంద్రారెడ్డిలకు మీ ప్రథమ ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఆయన మండల కేంద్రంలో జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల, పట్టభద్రుల వ్యక్తి గతంగా కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు. ఆయన వెంట రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గౌని ఉపేంద్రెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజు నాయక్, నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు సురేష్ యాదవ్, మండల కన్వీనర్ వన్నూ రుస్వామి, సచివాలయాల మండల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, సర్పంచులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, రుద్రేష్, ఉపసర్పంచు కరిడి మల్లికార్జున, పాఠశాల విద్యాకమిటి చైర్మెన్ తొండ వెంకటేశులు, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సీనియర్ నాయకులు సింగాడి జగదీష్, మురళి మోహన్‌రెడ్డి, హనుమంతరెడ్డి, నాగరాజు, సురేష్, చిత్రయ్య, ఖాశీంపీర, నల్లబండ్ల వంద్రప్ప, సింగాడి మంజునాథ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆకస్మిక తనిఖీ

సిబ్బందితో మాట్లడుతున్న డిఐజి రవిప్రకాష్

బుక్కరాయసముద్రం మార్చి 6 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్‌ను అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ ఐపిఎస్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కనిఖీలో భాగంగా పోలీసు స్టేషన్ నిర్వహణ,సిబ్బంది పనితీరు,విధులు, ముఖ్యమైన కేసు దర్యాప్తు స్టేషన్ లో నిర్వహిస్తున్న వివిద క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.బీట్ పుస్తకంలో చెడు నడత కల్గిన నేరస్తుల పోటోలను ఉంచా లని ఆదేశించారు.పార్ట్ 4 క్రైంహిస్టరీ రిజిస్టర్‌లో ఆ ప్రాంలో జరిగే అన్నిబ ందోబస్తు ఫ్యాక్షన్ క్రైం ఏదైనా ముఖ్యమైన నేరం జరిగినపుడు వాటి గురించి వివులంగా రాయాలి.వచ్చే సిఐ లకు అది మార్గదర్శికంగా నిలు స్తుందన్నారు. పోలీసు స్టేషన్ సిబ్బందితో ముఖాముఖి మాట్టాడి సాధకబాధకాల పై ఆరా తీయడంతో పాటు పలు విధి నిర్వహణలో పాటించాల్సిన పలు విషయాల పై సూచనలు చేశారు.లాకఫ్ లో అనవసరగా ఎవర్నీ ఉంచకండి.లాకఫ్ మరణాలకు తావుండకూడదన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే వారిపట్ల మర్యాదగా వ్యవహరించాలి ఈ స్టేషన్ పరిదిలో ఏటా సుమారు 400దాకా నేరాలు జరుగుచున్నాయి ఇందులో అదికంగా భూతగాదాల వల్ల తలెత్తే హర్ట్ కేసులు ఆత్మహత్యల కేసులు ఉన్నాయి.వీటి నియంత్రణ పై దృష్టి సారించాలి.ముఖ్యంగా ఆత్మహత్యల అనర్థాల పై ప్రజల్లో అవగాహన తీసుక రావాలి.అవినీతికి దూరంగా ఉండండి.కష్టపడి నిజాయితీతో పనిచేయండి మంచి పేరుతీసుకరండి ఏసిబి కేసులతో ఇరుక్కపోయి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు. స్టేషన్ పరిదిలో గతంలో ఫ్యాక్షన్, బాంబు దాడులు జరిగిన సంఘటనలు ఉన్నాయి ప్రస్తుతం ప్రశాంతంగా ఉన్నప్పటికి వాటిపై నిఘా ఉంచాలన్నారు.మహిళ పోలీసుల సహకారంతో సైబర్‌నేరాల నియంత్రణ,సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలి.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సిఐ అస్రార్‌భాషా,ఎస్ఐ శివప్ర సాద,ఏఎస్ఐ పద్మావతి, సిబ్బంది సురేంద్ర,శ్రీనివాసులు, సురేంద్ర, లక్ష్మన్న, శివానంద, నరసింహులు,గోపాల్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ఎన్నికలప్రచారంలో బలపనూరు అశోక్

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

నిజాయితీగా నిశ్వాసర్థంగా ప్రజలకు సేవలు చేస్తున్న ముఖ్యమంత్రి జగనన్న బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతి పేర్కొన్నారు. సోమవారం శింగనమల మండలంలో ఆమె రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైసిపి నాయకుడు బలప నూరు అశోక్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి వైకాపా బలపర్చిన వారిని ఎమ్మెల్సీలుగా గెలిపించుకుందామని పేర్కొన్నారు. ఇన్నేళ్ల పరిపాలించిన చంద్రబాబు వల్లపేద ప్రజలు అట్టడుగు స్థితికి వెళ్లిపోయారన్నారు. నాడు ప్రభుత్వ స్కూళ్లు ఎలా ఉన్నాయి.. నాడు నేడు పేరుతో జగనన్న పాలనలో పాఠశాలలు ఎలా ఉన్నా యని ఆమె ప్రశ్నించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎంతో చక్కగా పెడుతున్నారన్నారు. నేడు విద్యార్థులకు కాన్వెంట్ స్కూల్‌కు వెళ్తున్నట్లు వెళ్తున్నాంనారు. ఉపాధ్యా యులు కూడా ఆత్మ విశ్వాసంతో ఉన్నారన్నారు. కరోనా సమయంలో చిన్న పరిశ్రమలకు అండగా నిలిచారని ఎంఎస్ఎంఈలు నిర్వీర్యం కాకుండా ఏడాదికి 1000 కోట్లు సాయం అందించిన సీఎం జగన న్న మాత్రమేనని, ఇందులో ఎంతో మంది పట్టభద్రులు ఉన్నారని తెలిపారు. విశాఖ గ్లోబల్ సమ్మిట్ ద్వారా లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. జగనన్న పాలనలో మంచిని చూడండి, పేదల అభివృ ద్ధిని చూడండి, సంక్షేమాన్ని చూడండి, మేధావులైన మీరే వైఎస్ఆర్ కాంగ్రెస్ ఫార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, జడ్పి టిసి కంచి రెడ్డి సుధ, గ్రామ సర్పంచు నాగమునెమ్మ, వైస్ ఎంపిపి విజయ, శింగనమల ఎంపిటిసి-2 ఉమా, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి - మంత్రి ఉషాశ్రీ చరణ్

ఓటర్లను అభ్యర్థిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

శెట్టూరు, మార్చి 6 ప్రభాతవార్త

ఈ నెల 13వ తేది జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నిక లలో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సు లతో పోటీ చేయుచున్న పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యం.వి.రామచంద్రారెడ్డి మీ అమూల్యమైన మొదటి ప్రా ధాన్యత ఓటు వేసి వేయించి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మంత్రి ఉషాశ్రీ చరణ్ శెట్టూరు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటును అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి లక్ష్మిదేవి, వై0ఎస్ ఎంపిపి చెవుల కిష్టప్ప, పెరుగు పాలెం సర్పంచు తీన్మార్ తిమ్మరాజు, శెట్టూరు మాజీ సర్పంచు బొమ్మాజీ రమేష్, వైఎస్ఆంసిపి మాజీ మండల కన్వీనర్ సోమ నాథ్‌రెడ్డి, బొచ్చుపల్లి సర్పంచు ప్రకాష్, మండల బూత్ కన్వీనర్ సుధాకర్, టైగర్ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

బళ్లారిలో రైతు చైతన్యయాత్ర ప్రారంభం

బళ్లారి, మార్చి06, ప్రభాతవార్త ; కర్ణాటక గ్రామీణ బ్యాంకు వ్యవసాయ రుణాల వసూలు పద్ధతిని వ్యతిరేకిస్తూ రైతు చైతన్యయాత్రను కర్ణాటక రాష్ట్ర రైతుసంఘం సోమవారం ప్రారంభించింది. బ్యాంకు నుంచి రైతులు పొందిన వ్యవసాయ రుణాలకు అవైజ్ఞానికంగా వడ్డీ, ఇతర ఖర్చుల్ని చెల్లించాలని నోటీసులు బ్యాంకువారు పంపారని, ఇతర బ్యాంకుల మాదిరిగా ఒకేసారి రుణాలు చెల్లింపుకు కర్ణాటక గ్రామీణబ్యాంకు ముందుకు రాకపోవడం వ్యతిరేకిస్తూ తాము బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎదుట డిశంబర్23 నుంచి నిరవధిక ధర్నా ప్రారంభించినట్లు రాష్ట్ర రైతుసంఘం నాయకుడు కరూరు మాధవరెడ్డి తెలిపారు. రుణాలు పొందిన రైతుల పట్ల బ్యాంకు అధికారుల ధోరణిపై బ్యాంకు కార్య పరిధి కలిగిన జిల్లాల్లో ఈ రైతు చైతన్యయాత్ర జరిపి పోరాటానికి జాగృతి కల్పిస్తున్నామన్నారు. ఈనెల 29వ తేదీన బెంగళూరు ఫ్రీడమ్ పార్కుకు చేరి అక్కడ భారీ ప్రతిఘటన చేపట్టనున్నట్లు తెలిపారు. నేడు సాయంత్రం చిక్కబళ్లాపుర, కోలార్, దొడ్డబళ్లాపుర, తుమ్మకూరు, శివమొగ్గ, సాగర, చిక్కమంగళూరు, మంగళూరు, సోమవారపేట, మైసూరు, చామరాజనగర్, మండ్యా, రామనగర్, హాసన్, చిత్రదుర్గ, దావణగెరె, హోస్పేట, కొప్పళ, యాదగిరి, కలబుర్గి, బీదర్, మార్చి 27న రాయచూరులో కొనసాగుతుందన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపిద్దాం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

ఎన్నికల ప్రచారం చేస్తున్న బండారు శ్రావణి శ్రీ

శింగనమల, మార్చి 6 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీగా తెలుగుదేశం పార్టీ బలపర్చిన భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిదామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణి పేర్కొన్నారు. ఆమె సోమవారం మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పట్టభద్రుల ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, చితంబర దొర, సి.వెంకటేష్, పెరవలి చిదానందనాయుడు, గుర్రం లక్ష్మినారాయణ, బోయ సత్యనారాయణ, చిన్నజలాలపురం సుధాకర్, నిదనవాడ విశ్వనాథ్‌రెడ్డి, అక్బర్, శంకర్, అనిల్‌కుమార్, బోయ రాముడు, జడేజా తదితరులు పాల్గొన్నారు.

హోలీ పండుగ సందర్భంగా గిరిజనులకు 7 లక్షలు వితరణ ఇచ్చిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

బంజారా సంఘం నాయకులు 7 లక్షలు అందజేస్తున్న ఎమ్మెల్యే

కదిరి, మార్చి 6 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలోని గిరిజనులు ఎంతో పవిత్రంగా, వేడుకగా జరుపుకునే హోలీ పండుగను పురస్కరించుకుని సోమవారం కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి రూ.7 లక్షలను బంజారా సంక్షేమ సేవా సంఘం నాయకులు కృష్ణ నాయక్‌కు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోగల 70 తాండాలకు సంబంధించి ఒక్కొక్క తాండాకు రూ.10వేలచొప్పున నగదు అందజేయాలని ఎమ్మెలేయ తెలిపారు. ఇచ్చిన నగదు సాయంత్రం లోగా ఆయా తాండాలకు చేరేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. బంజారాలు ఎంతో పవిత్రంగా జరుపుకునే హోలీ పండు గను కుటుంబ సభ్యులు మొత్తం ఆనందంగా జరుపుకోవాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచు రాఘవేంద్ర, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

పోలింగ్ కేంద్రాలను పరిశీలి స్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

బుక్కరాయసముద్రం, మార్చి 6 ప్రభాతవార్త బ్యూరో

జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సోమవారం బుక్కరాయ సముద్రం, నార్పల మండల కేంద్రాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. స్వేచ్ఛాయుత వాతావరణంలోఓటు వేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో సరైన వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ రోజు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ తనిఖీలో సంబంధిత మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థిని గెలిపించండి

- ముమ్మర ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మాలగుండ్ల

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

గోరంట్ల, మార్చి 6 ప్రభాతవార్త

వైసిపి పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని సోమవారం పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ గోరంట్ల మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరుగు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వడిగే పల్లి, వానవోలు, బూదిలి, పులేరు, మలసముద్రం, పాలసముద్రం, తదితర పంచాయతీల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి, సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రచారాన్ని నిర్వహించారు.

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి రామచం ద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మినర సప్ప, సెంట్ర ల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, ఎంపిపి ప్రమీల మూర్తి, వైస్ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, మాజీ ఏపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, సర్పంచు సరోజానాగేనాయక్, గంగన్న, ప్రభాకర్‌రావు, ఆంజనేయులు, శ్రీరా ములు, ఉపసర్పంచు బుల్లెట్ బాబు, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు జీవితంలో చాలా కీలకం - నైట్ విజన్‌లో డీఈఓ

స్కూల్‌లో తనిఖీ చేస్తున్న డీఈఓ

హాస్టల్ విద్యార్థి ఏ విధంగా చదువుతున్నారని ఆరా తీస్తున్న డిఇఓ

అనంతపురం న్యూటౌన్, మార్చి 6 ప్రభాతవార్త

నైట్ విజన్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా విద్యాశాఖ ఎం.సాయిరాం సోమవారం రాత్రి అనంతపురం పట్టణంలో ఎస్సీ బాలుర ప్రీ మెట్రిక్ నెంబర్ 4 హాస్టల్‌లో నైట్ విజన్ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి నగరంలోని పదవ తరగతి విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో చాలా కీలకమని అందుకు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. అదే విధంగా ఎనిమిదో తరగతి విద్యార్థుల బైజూస్ ట్యాబ్స్ వినియోగమును పరిశీలించారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని ఆరా తీయడం జరిగింది. అదే విధంగా ఉదయం అనంతపురం నగరంలోని మూడో రోడ్డులో ఉన్న శారద మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్క డ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విధిగా వర్క్ బుక్స్ కరెక్షన్ చేయాలని సూచించారు. తప్పులు గుర్తించినట్లైతే వెంటనే విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ హరి కృష్ణ, ఏపిఓ నారాయ ణస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

ఇంటింటి ప్రచారం చేస్తున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, మార్చి 6 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలకేంద్రంలో సోమవారం మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఓటర్ల ఇంటి వద్దకు వెళ్లి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. షిర్డిసాయి బాబా కళ్యాణ మండపంలో మండల నాయకులు, ఎంపిపి పెద్దన్న, మండల జడ్పిటిసి మెంబర్ మహ తాత్రిలోక్‌నాథ్‌రెడ్డి, వచ్చిన కార్యకర్తలకు, నాయకులకు, కలసి కట్టుగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్లను కలిసి కట్టుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని వారికి తెలియజేశారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మండలంలో ఉండే సచి వాలయ కన్వీనర్లు, వా లెంటీర్లు ప్రతి ఒక్కరూ ఇంటికి వెళ్లి ఎమ్మెల్సీకి సంబంధించి ఓటర్లను వైఎస్ఆర్ సిపికి చెందిన నాయకుడికే ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెపిసి దుద్దుకుంట రామాంజినేయులు, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలో చిచ్చురేపుతున్న ఇళ్ళపట్టాల పంపిణీ

- కొందరికేమో మోదం... మరికొందరి ఖేదం...- ప్రశ్నిస్తే దాడులా...!

ఘర్షణ సమయంలో గుమిగూడిన వైకాపానాయకులు దృశ్యం

వివాదానికి కారణమైన స్థలం ఇదే

కొత్తచెరువు, మార్చి 06, ప్రభాతవార్త

జగన్న ఇళ్ళపట్టాలు... విలువైన ప్లాట్లు... వైకాపాలో చిచ్చురేపుతున్న సమస్య.... ఇదేమిటి అనుకుంటున్నారా? అక్కడే సమస్యంతా జఠిల మై ఉంది. మండల కేంద్రమైన కొత్తచెరువులో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన ఈ సమస్య పూర్వాపరాలను పరిశలిస్తే వివరాలు ఇలా ఉన్నాయి. అధికారులు మొదటి, రెండు విడతల్లో మొత్తం మూడు లే ఔట్లు వేసి సర్వే నెంబర్ 384, 392, 483లలో ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఈ పట్టాల పంపిణీ చేసిన లే ఔట్లలో కొంత మంది నాయకులు ఇష్టాను సారం పునాదులు వేసుకోవడంతో ఇటీవల అధికారులు సంబంధిత పునాదులను జెసిబితో ధ్వంసం చేసి ప్రభుత్వ స్థలాలను చదరం చేశారు. అయితే కొంత మంది నాయకులు అధికారుల వద్దకు వెళ్ళి కొందరికేమో మోదం, మరికొం దరికి ఖేదమా? అంటూ ప్రశ్నించి ఇతర ప్లాట్లను ఆక్రమించుకున్న ఒక నాయకుడి వివరాలను వెల్లడించినట్లు తెలు స్తున్నది. దీంతో అధికారులు సదరు ఆక్రమణకు గురైన ప్లాట్లలో ఉన్న కట్టడాలను ధ్వంసంచేసేందుకు సమా యత్తం కావడంతో ప్లాట్లను ఆక్రమిం చుకున్న సదరు నాయకుడు వారిని నిలువరించి ఓ ప్రజా ప్రతినిధితో మీకు చెప్పిస్తానని, అప్పటి వరకు మీరు దాని జోలికి రావద్దని సముదాయించినట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో సదరు ప్రజా ప్రతినిధి అనుచరుల వద్ద పంచా యతీ పెట్టినాన్నుడు ధోరణి అవలంభించడంతో జమస్య మరింత జఠిల మైంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం నాలుగురోడ్ల కూడలిలో యల్లప్ప అనే వైకాపా నాయకుడిపై ఆక్ర మణ చేసుకున్న నాయకుడు, తమ అనుచరు లతో పాటు ఆకస్మికంగా భౌతికదాడికి దిగడం విస్తుగొలిపింది. నాయకులంతా కలసి న్యాయమడిగితే ఒకే వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపై బాధితుడు యల్లప్పను ప్రశ్నిం చగా, తాను కేవలం న్యాయ కోసం అధికారులను ప్రశ్నించడం జరిగిందని, ఎవరి ప్లాట్లును తొలగి ంచేందుకు కానీ, ఇచ్చేందుకు కానీ తానేవరని, అనవ సరంగా తనపై దాడికి దిగినట్లు తెలియజేశారు. ఒకరికి ఒకన్యాయం. ..మరొకరికి ఇంకో న్యాయమా? అని నలుగురితోపాటు తాను కూడాప్రశ్ని ంచడం జరిగిందన్నారు.

దురాక్రమణలను సహించేది లేదు - తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి : మండల కేంద్రమైన కొత్తచెరువులో జరిగిన ఘర్షణ విషయం తమ దృష్టికి రాలేదని తహశీల్దార్‌రామాంజినేయులురెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల సర్వే నెంబర్ 392, 384లో దురాక్రమణలకు గురై అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలను తొలగించామని, ఇచ్చిన పట్టాలలో కాకుండా ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆక్రమణలు చేసిన వారు ఎంతటివారైనా సహించేది లేదన్నారు.

జిల్లాలో ఉష్ణతాపం నియంత్రణకు చర్యలు తీసుకోండి - జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి

బళ్లారి, మార్చి06, ప్రభాతవార్త ; వేసవి ప్రారంభం కావడంతో ఎండ తాపం పెరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున నియంత్రణకు అవసర మైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి తెలిపారు. తన కార్యాలయంలోని సభాభవనంలో సోమవారం జరిగిన జిల్లా విపత్తు నిర్వహణ ప్రాధికారంసభ అధ్యక్షత వహించి మాట్లా డారు. జిల్లాలో గతం కంటే అధికస్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నదని, వాతావరణశాఖ సూచించిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలైన జానెకుంట, బెళగళ్, జానెకుంటతండా, కమ్మరచేడు, వై.బూదిహాళ్ గ్రామాల్లో వేసవి సందర్భం లో తాగునీటి సమస్య తలెత్తనున్నట్లు, అక్కడ ముందు జాగ్రత్తగా తాగునీటి ట్యాంకర్‌లను నిరంతరం అందుబాటులో ఉండేలా సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకూడదు. నగరంలోని అల్లీపుర చెరువుతో పాటు మోకా, కురుగోడు, కుడితిని, సండూరు, కంప్లీ, సిరుగుప్ప పట్టణాల్లో తాగునీరు అందించే చెరువులు, రిజర్వాయర్‌లు బర్తీ చేసేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగు సమాచారం జిల్లాధికారి పొందారు. నగర ప్రాంతాల్లో చివరన గల కాలనీల్లో, స్లమ్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, ఎక్కడా నీటి సరఫరా లీకేజీలు కనిపిస్తే వెంటనే రిపేరీ పనులు చేపట్టి తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని అధికా రులకు సూచించారు. కురుగోడు తాలూకా తాగునీటి చెరువుల్ని స్వచ్ఛత పరచాలని తెలిపిన జిల్లాధికారి చెరువు చుట్టూ పెరిగిన ముళ్ల చెట్లను తొలగించి, స్వ చ్ఛత కాపాడాలని, పశుపక్షాదులు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభ లో పాఠశాలల పిల్లల పట్ల శ్రద్ధ కనబరిచేలా స్కూళ్ల యాజమాన్యాలు చర్య లు తీసుకోవాలన్నారు. మండుటెండల్లో సంచరించకుండా చూడాలన్నా రు. ఈ నేపథ్యంలో ఆరోగ్యశాఖ అధికారులు నిరంతరం స్కూళ్